క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

హనుమంతునిపాడు: ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇప్పటి వరకు నిర్మాణాలు పూర్తయిన వాటికి పెండింగ్ బిల్లులు లేకుండా ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. హౌసింగ్ ఏఈ కొండయ్య, ఈఓపీఆర్డీ షేక్ షరీఫ్, ఏఓ కృష్ణారావు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్యంలో క్లాప్ మిత్రలది కీలకపాత్ర

సీఎస్‌పురం (పామూరు): మెరుగైన పారిశుధ్యంలో క్లాప్ మిత్రలది కీలకపాత్ర అని ఈఓపీఆర్డీ కే.సుందరరామయ్య అన్నారు. సీఎస్‌పురం గ్రామ పంచాయతీలో బుధవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా క్లాప్‌మిత్రలను ఘనంగా సన్మానించారు. పీఎస్.సింగంపల్లి రాంప్రసాద్, వైఎస్సార్‌సీపీ యూత్ మండల అధ్యక్షుడు అటీలయ్య, వెంగయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్యానికి భరోసా

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్షతో కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి భద్రత నిస్తుందని సీఏహెచ్‌ఓ సురేష్, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ అన్నారు. స్థానిక 2వ ఎంపీటీసీ పరిధి అంకాళమ్మవీధిలో వైద్యసిబ్బంది ఇంటింటా తిరిగి ప్రజలతో మాట్లాడి వ్యాధులపై వివరాలు సేకరించారు. అక్టోబర్ 5వ తేదీన వైద్య శిబిరం ఉంటుందని దానిలో ప్రత్యేక వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. శిబిరంలో డాక్టర్లను సంప్రదించాల్సిన వారికి టోకన్లను అందజేశారు. వైద్య సిబ్బంది ఒంగోలు ప్రేమమ్మ, కె.సావిత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ తిరునాళ్ల



కలశాల ప్రదర్శనలో భక్తులు

కనిగిరి రూరల్: పట్టణంలో పాతకూచిపుడి పల్లెలోగల పోలేరమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవం రెండ్రోజుల నుంచి అత్యంత వైభవంగా జరుగుతుంది. తిరునాళ్ల సందర్భంగా తొలిరోజు కలశాల ప్రదర్శన భారీ ఊరేగింపుగా పట్టణంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి విశిష్ట పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ విశిష్ట పూజలు చేశారు. మాజీ ఏఎంసీ డైరక్టర్ చిమ్మిడిశెట్టి శ్రీనివాసుల నాయుడు, మాజీ వార్డు సభ్యుడు సయ్యద్ నాయబ్ రసూల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మెరుగైన వైద్య సేవలు



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శ్రీధర్ రెడ్డి

జరుగుమల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కంచుకొండ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని నందనవనం గ్రామ సచివాలయంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 91 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇంటివద్ద మంచానికే పరిమితమైన దీర్ఘకాలిక రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. హెచ్‌ఎస్. కె.చంద్రశేఖర్, ఎమ్ఎల్‌హెచ్‌పీ హెప్సిబా, ఏఎన్‌ఎం ప్రమీల, ఎంఎంహెచ్‌పీ సురేష్, డీఈఓ స్వాతి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

పీసీపల్లి: ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్సై కె.మాధవరావు అన్నారు. ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం పెదయిర్లపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మంచి ప్రయాణం చేయరాదన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, మీ నిర్లక్ష్యం కారణంగా ఇతరుల ప్రాణాలు బలి తీసుకోవద్దన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

కనిగిరి రూరల్: మండలంలోని బల్లిపల్లి శివారు గ్రామాల్లో పేకాట శిబిరంపై సెబ్ పోలీసులు దాడి చేశారు. దాడిలో నాలుగు ద్విచక్రవాహనాలు, 5 సెల్‌ఫోన్లు, రూ.7,450 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో సెబ్ ఎస్సైలు రేవతి, వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివి

సీఎస్‌పురం (పామూరు): అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మఒడిలాంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.దేవకృపావరం అన్నారు. సీఎస్‌పురం-2వ కేంద్రంలో బుధవారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్‌పురం, డీజీపేట, ఆర్‌కే.పల్లి సెక్టార్‌ల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేకంగా తయారుచేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు.

కనిగిరి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ఒకటవ వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. చైర్మన్ గఫార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉన్నత సంకల్పంతో వైఎస్సార్‌సంపూర్ణ పోషకాహార కిట్లను అందచేసినట్లు చెప్పారు. పౌష్టికాహారంపై గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



పౌష్టికాహార ఆవశ్యకతపై వివరిస్తున్న సూపర్‌వైజర్ కృపావరం

గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషకాహార కిట్స్‌ను అందచేస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు. మండలంలోని తమటంవారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలోబుధవారం పౌష్టికాహార వారోత్సవాలపై తల్లి దండ్రులకు, గర్భియులు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలకు అవగాహన కల్పించారు. సెక్టార్ లీడర్లు రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

గ్రామ సంపూర్ణ అభివృద్ధే ప్రభుత్వం లక్ష్యం

కనిగిరి రూరల్: గ్రామాల సంపూర్ణ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పీఎంఏజీవై పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శగ్రామ యోజన పథకం కింద జిల్లాలో 95 గ్రామ పంచాయతీలు ఎంపికకాగా బడులేరు పంచాయతీలోని బడుగులేరు, పట్టాభిరామపురం గ్రామాలు ఎంపికై నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు పరిశీలించి సమగ్ర నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. బడుగులేరు పంచాయతిలోని రెండు గ్రామాల్లో మౌలిక వసతులను పూర్తి స్థాయిలో అమలు జరగాలన్నారు. ఎంపీడీఓ జేపీబీ మల్లికార్జునరావు మాట్లాడుతూ త్వరలో అధికారుల బృందం క్షేత్ర స్థాయిలో ఆయా గ్రామాల్లో ప్రజలతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వారం రోజుల్లో గ్రామ మౌలిక వసతుల కల్పన, సామాజిక అభివృద్ధిపై ఉన్నతాధికారులకు నివేదికలు అందచేస్తామని చెప్పారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో డిజిటల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. విస్తరణాధికారి ఓ అన్నమ్మ, ఏఓ ఫ్రాన్సిస్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ రహమత్ బాష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం

పొగాకు పంటను పరిమితంగా సాగుచేయాలి



మాట్లాడుతున్న వేలం నిర్వహణాధికారి చైన్‌రామ్



కొండపిలో రైతులకు సూచనలిస్తున్న అధికారులు

పొన్నలూరు: పొగాకు బోర్డు అధికారుల సూచన మేరకు పొగాకు పంటను పరిమితంగా సాగు చేయాలని బోర్డు వేలం నిర్వహణాధికారి చైన్‌రామ్ పేర్కొన్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో బుధవారం కందుకూరు పొగాకు బోర్డు ఒకటో వేలం కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు పంట నియంత్రణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి చైన్‌రామ్ మాట్లాడుతూ 2023-24 పంట కాలానికి సంబంధించి రైతులు బోర్డు అధికారుల అనుమతి ప్రకారం తేలిక నేలలకు బ్యారన్‌కు 2.90 హెక్టార్లలో, అలాగే బ్యారన్‌కు 3650 కిలోలు మాత్రమే పండించాలన్నారు. మొదటి నుంచే పంటపై దృష్టిపెట్టి నాణ్యమైన దిగుబడులు వచ్చేలా చూడాలన్నారు. బోర్డు అనుమతి లేకుండా కొత్తగా బ్యారన్‌లు నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్ర, బోర్డు అధికారులు రైతులు పాల్గొన్నారు.

పంట నియంత్రణకు సహకరించాలి

కొండపి (సింగరాయకొండ): రైతులు పొగాకు పంట నియంత్రణకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావు అన్నారు. కొండపి పొగాకు బోర్డు కార్యాలయంలో బుధవారం పొగాకు పంట నియంత్రణ ఆవశ్యకతపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోర్డు సభ్యులు బొడపాటి రమణయ్య, వేలం నిర్వహణాధికారి జీ సునీల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాలు

పామూరు: ప్రభుత్వ పాఠశాలలు పేదవిద్యార్థులకు వరంలాంటివని మండల విద్యాశాఖాదికారి జి.కరుణకుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దూబగుంట్ల పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను వైఎస్సార్ సీపీ నాయకులు స్థానిక సర్పంచ్ కందుల శ్రీకాంత్‌రెడ్డి, గ్రామానికి చెందిన దాతలు రూ.1.50 లక్షల సొంతనిధులతో ఆధునికీకరణ చేయించారు. బుధవారం పాఠశాల హెచ్‌ఎం జోసఫ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆధునికీకరణ చేసిన తరగతి గదులను ప్రారంభించారు. కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, వైఎస్సార్ సీపీ రైతు విభాగం మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాసులు రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయబాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంఈఓ, నేతలు

గోతులమయమైన ఆర్‌అండ్‌బీ రహదారికి మోక్షం

- రహదారి మరమ్మతులకు ఎంపీపీ వాకా సాయం

మర్రిపూడి: మండల కేంద్రమైన మర్రిపూడి నుంచి రేగలగడ్డ బస్టాండ్ ఆర్‌అండ్‌బీ రహదారి గుంటలతో ఛిద్రమైంది. ఈ రహదారి గత పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా తయారైంది. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. దీంతో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి సొంత ఖర్చులతో రెండు కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిచెట్లు పొక్‌లెయిన్ సహాయంతో బుధవారం తొలగించి, రహదారిపై ఉన్న గోతులకు మట్టి తోలించి చదును చేయించారు. ఆయన వెంట సర్పంచ్ కదిరి భాస్కర్, ఇసుకొల్లు మాదిరెడ్డి, నర్సింహారావు ఉన్నారు.



దోజర్ సహాయంతో గుంటలను చదును చేయిస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

సులభతర బోధనతో మెరుగైన ఫలితాలు



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

పామూరు: విద్యార్థులకు సులభతర బోధన చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, లక్ష్మీనరసాపురం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌యం సయ్యద్ ఇసాక్ అన్నారు. స్థానిక పాఠశాలలో బుధవారం స్కూల్‌కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సులభతర బోధనపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం పుట్టంనాయునిపల్లె పాఠశాలలో పని చేస్తూ ఈనెల 5వ తేదీన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా జిల్లా అధికారులతో అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్న గంధం ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం పీవీ క్రిష్ణమోహన్, మన్నం హరనాథరెడ్డి, గద్దే సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

పొన్నలూరు: దేశం కోసం పాటుపడిన నాయకుల త్యాగాలను స్మరించుకొని ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పొన్నలూరులో బుధవారం నాభూమి-నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో ర్యాలీ చేపట్టి ప్రతి ఇంటి నుంచి మట్టి, బియ్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ జాతీయ భావం కలిగి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేశ్వరరావు, కార్యదర్శి హరినారాయణ, అంగన్‌వాడీలు గౌసియాబేగం, అనురాధ, మహిళా పోలీస్ స్వర్ణలత, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటలను ఈ-క్రాప్ చేయించాలి

వెలిగండ్ల: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ నెల 30 లోగా తప్పనిసరిగా ఈ క్రాప్ చేయించాలని వ్యవసాయాధికారి ఎస్ రంగకృష్ణ అన్నారు. మండలంలోని వెలిగండ్లలో బుధవారం రైతు సాగు చేసిన పంటను ఈ క్రాప్ చేస్తున్న కార్యక్రమాన్ని ఏఓ ఎస్ రంగకృష్ణ పరిశీలించారు. అన్ని ఆర్‌బీకేల్లో యూరియా, డీఏపీ, ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.